Eenadu Telugu Daily

# పొగాకు బోర్డు చట్టసవరణ బిల్లును మార్చాలి

టంగుటూరు, మే 24 : కేంద్రం ప్రభుత్వం ప్రతిపాదించిన పొగాకు బోర్డు చట్టసవరణ బిల్లులోని పలు అంశాలను మంగళవారం టంగుటూరులో జరిగిన రైతు ప్రతినిధుల సమావేశం తీవ్రంగా వ్యతిరేకించింది. చట్టసవరణ బిల్లులో ప్రతిపాదించిన సెస్ రెట్టింపు ప్రతిపాదనలను తప్పుబట్టారు. మంగళవారమిక్కడ జరిగిన సమావేశంలో రైతు సంఘనేతలు మాట్లాడారు. సెస్ 2శాతం నుంచి 4శాతానికి పెంచాలన్న ప్రతిపాదన సరికాదన్నారు. దీనిపై పునరాలోచన చేసి యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. బోర్డు నిర్వహణకు ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించపోవడం దారుణమన్నారు. వాతావరణ పరిస్థితుల వలన జరిగే పంట నష్టాలను తట్టుకునేలా బీమా పథకం అమలు చేయాలని కోరారు. గ్రూపు ఇన్సూరెన్స్ పథకం అమలు చేసి రైతులను, వారి కుటుంబాలను ఆదుకోవాలని వేడుకున్నారు. పండుగుల్ల, టాప్ లీఫ్, చూర కూడా క్యూర్ చేసిన పొగాకుతోపాటు వేలంలో అమ్ముకునే అవకాశం చట్టసవరణ బిల్లు ద్వారా కల్పించాలని కోరారు. సమావేశంలో బోర్డు సభ్యుడు మారెడ్డి సుబ్బారెడ్డి, బోర్డు మాజీ వైస్ చైర్మన్లు పమ్మి భద్రిరెడ్డి, గుండాల కొండారెడ్డి, నల్లరేగడి నేలల రైతు సంఘం అధ్యక్షుడు పోతుల నరసింహారావు, దక్షణాది తేలిక నేలల రైతు సంఘం అధ్యక్షుడు గాలి నర్సప్పనాయుడు, టంగుటూరు వేలం కేంద్రం ప్రతినిధి కొత్తపల్లి వెంకటేశ్వర్లు(గుణ), ప్రకాశం, నెల్లూరు జిల్లాల వేలం కేంద్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుబ్బారెడ్డి